TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440




RNI: TELTEL12349

మన సాక్షి గొంతుక


తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 18 9- 4 - 2024 శనివారం పేజీలు : 6 వెల.4/-

# షడ్రుచుల సమ్మేళనం ఉగాది




**ఉగాది పచ్చడి లేకుండా పండుగ పూర్తి కాదు.అంతటి విశిష్టత కలిగిన ఉగాది పచ్చడి మన జీవితంతో ముడి పడి ఉంటుంది.ఇందులోని ప్రతి రుచి జీవితంలోని భావోద్వేగాలతో సంబంధం కలిగి ఉంది.అదేంటో తెలుసుకుందాం.**

## ఉగాది పచ్చడి......

కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఉగాది పండుగ జరుపుకుంటారు.ఉగాది అనగానే ప్రకృతిలో పచ్చని చెట్లు దర్శనం ఇస్తాయి.కొత్త బట్టలు ధరించి అందరూ ఎంతో సంతోషంగా ఈ పండుగను జరుపుకుంటారు.ఉగాది అనగా మొదటిగా గుర్తుకు వచ్చేది ఉగాది పచ్చడి.ప్రతి ఒక్కరూ ఉగాది పచ్చడి తయారు చేసి తప్పనిసరిగా దేవుడికి నైవేద్యంగా పెట్టి ప్రసాదంగా స్వీకరిస్తారు.చైత్రమాసం ప్రారంభమైన రోజున ఉగాది జరుపుకుంటారు.ఈ ఏడాది ఉగాది ఏప్రిల్ 9 న వచ్చింది.చాంద్రమానాన్ని అనుసరించి ఆ రోజున తెలుగువారి నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఉగాది నూతన సంవత్సరాన్ని స్వాగతించడానికి జరుపుకుంటారు.ఇది జీవితానికి సమృద్ధి శ్రేయస్సు ఆనందాన్ని తీసుకొస్తుంది.ఉగాది రోజు పొద్దున్నే నిద్ర లేచి స్నానమాచరించి కొత్త బట్టలు ధరిస్తారు.ఇంట్లో పూజ చేసుకుంటారు.ఉగాది రోజు షడ్రుచుల సమ్మేళనంతో చేసే పచ్చడికి అధిక ప్రాధాన్యత ఉంటుంది.పచ్చి మామిడికాయ,వేప పువ్వు,బెల్లం,చింతపండు,ఉప్పు, మిరియాలతో తయారు చేసే ఉగాది పచ్చడి అంటే అందరికీ ఇష్టమే.షడ్రుచులతో తయారు చేసిన ఈ పచ్చడి లేనిదే ఉగాది పండుగ పూర్తి కాదు.ఉగాది పచ్చడికి ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత ఉంటుంది.సుఖ దుఃఖాలను,సంతోషాలను సమానంగా స్వీకరించాలని తెలియజెప్పడమే ఈ ఉగాది పచ్చడి ఆంతర్యం.ఇందులో ఉపయోగించే ఆరు పదార్థాలు ఆరు భావోద్వేగాలని సూచిస్తాయి.ఇవి మానవ జీవితానికి మార్గదర్శక సూత్రాలుగా నమ్ముతారు.ఈ ఆరు భావోద్వేగాలు జీవితం ఎలా ఉండాలో నిర్ణయిస్తాయి.వాటిని ప్రతిబించేదే ఈ ఉగాది పచ్చడి.చేదు,తీపి,పులుపు,వగరు, ఉప్పు,కారం రుచులతో ఉగాది పచ్చడి చేస్తారు.ఇది జీవితంలోని హెచ్చుతగ్గులను సూచిస్తుంది.కొత్త జీవితాన్ని,కొత్త ఆశలకు స్వాగతం పలుకుతూ పలుకుతూ ఉగాది పచ్చడి తింటారు.



## 1.వేప పువ్వు....

వసంత రుతువు రాగానే వేప చెట్లు అన్నీ పూతతో కళకళాడుతూ ఉంటాయి.ఉగాది పచ్చడిలో తప్పనిసరిగా ఈ వేప పువ్వు ఉపయోగిస్తారు.ఇది చేదు రుచిని కలిగి ఉంటుంది.జీవితం పూల పాన్పు కాదు,సంతోషకరమైన ప్రయాణం కాదు. జీవితంలోని మంచిని మాత్రమే కాదు చెడును కూడా మనం అంగీకరించాలి అని చెప్తూ ఈ ఉగాది పచ్చడిలో వేప పువ్వు చేరుస్తారు.

2.బెల్లం......

ఉగాది పచ్చడిలో బెల్లం తప్పనిసరిగా ఉపయోగిస్తారు.జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరు చెప్పలేరు.వచ్చిన ప్రతి కష్టాన్ని నవ్వుతూ ఎదుర్కోవాలి. ప్రతి సవాలును నవ్వుతూ స్వీకరించాలి.అప్పుడే ఎటువంటి సమస్యలు అయినా సులభంగా అధిగమించగలుగుతారు.జీవితం సంతోషంతో నిండిపోతుంది.ఈ సంతోషాన్ని బెల్లం రుచి తీపిని సూచిస్తుంది.

## 3.మిరియాలు...

ప్రతి ఒక్క మనిషిని నిర్దేశించే భావోద్వేగాలలో కోపం ఒకటి.అయితే కొంతమందికి కోపం ఎలా నియంత్రించాలో తెలుసు.కానీ మరికొందరు తమ భావోద్వేగాలను దుర్వినియోగం చేసుకుంటారు.ఒక్కోసారి కోపం అనర్థాలను తీసుకొస్తుంది.అందుకే కోపాన్ని నియంత్రించుకోవాలని సూచిస్తూ,మీ కోపాన్ని మిరియాల రూపంలో మింగేసి జీవితాన్ని కొత్తగా ప్రారంభించాలని చెప్తూ ఉగాది పచ్చడిలో మిరియాల పొడి కలుపుతారు.

## 4.ఉప్పు....

ఉప్పు భయాన్ని సూచిస్తుంది.కొత్త సంవత్సరంలో మీరు ఎటువంటి తప్పులు,పొరపాట్లు చేయకుండా నిరోధించేందుకు ఈ ఉప్పు భయాన్ని సూచిస్తుంది.భయాన్ని అధిగమిస్తేనే మీరు కొత్త విజయాలు సాధిస్తారు.భయపడితే ఎందులోనూ విజయం సాధించలేరు జీవితంలో వెనకబడిపోతారు.అందుకే ఉప్పు ఎలా ఉపయోగించాలి అనేది నిర్ణయించుకోవడం చాలా అవసరం.భయం పోగొట్టుకుని జీవితంలో ముందు సాగాలని తెలుపుతూ ఉప్పు వేస్తారు.

## 5.చింతపండు..

పుల్లని రుచి కలిగిన చింతపండు జీవితంలో బాధలను అధిగమించాలని ధైర్యాన్ని సూచిస్తూ ఉపయోగిస్తారు.ధైర్యంగా ఉంటే మీ లక్ష్యాలను మరింత సులభంగా సాధించగలుగుతారు.అది మాత్రమే కాకుండా వాతావరణం మార్పుల వల్ల కొంతమంది జలుబు,దగ్గు వంటి ఇబ్బందులు ఎదుర్కొంటారు.ఇది తీసుకుంటే కఫ బాధలు తొలగిపోతాయి.

## 6.పచ్చి మామిడికాయ....

ఇక చివరిగా పచ్చి మామిడికాయ ఇది వగరుని సూచిస్తుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుంది.జీవితంలో ఆశ్చర్యకరమైన,కొత్త విషయాలు మీకు ఆహ్వానం పలుకుతున్నాయని చెప్తూ మామిడి కాయ ఉపయోగిస్తారు.

**మన సాక్షి గొంతుక పాఠకులకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శు భాకాంక్షలు..**

**(మీ ఎడిటర్ గుండా రాజు)**

## మూసీ రివర్ డెవలప్‌మెంట్ పై సీఎస్ సమావేశం

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 24వ బోర్డు సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో వేగంగా అభివృద్ధి చేస్తామన్నారు.

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా ఉస్మాన్‌సాగర్ డ్యామ్ డౌన్‌స్ట్రీమ్ పాయింట్ నుంచి గౌరెల్లి సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు వరకు, హిమాయత్‌సాగర్ డ్యామ్ డౌన్‌స్ట్రీమ్ పాయింట్ నుంచి బాపూఘాట్‌లో సంగమం పాయింట్ వరకు 55 కిలోమీటర్ల మేర మూసీ నది విస్తరణ ప్రతిపాదనపై బోర్డు చర్చించింది.

నగరంలోని మూసీ నది చుట్టూ ఉన్న వారసత్వ కట్టడాల రక్షణ, పునరుద్ధరణ, అభివృద్ధి ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవాలని కూడా బోర్డు నిర్ణయించింది. ఈ సమావేశంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు సుదర్శన్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఆమ్రపాలి ప్రాజెక్ట్ అంశాలను వివరించారు. ఆగస్టు నెలాఖరులోగా మాస్టర్ ప్లాన్ ముసాయిదా సిద్ధమవుతుందని ఆమె చెప్పారు. అనేక ప్రైవేట్ సంస్థలు ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిని కనబరుస్తున్నాయని ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ తెలిపారు.



# పవన్‌కు మళ్లీ అస్వస్థత

- విశ్రాంతి అవసరమని వైద్యుల సూచన



జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మరో సారి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన ఎన్నికల ప్రచారానికి మళ్లీ బ్రేక్ పడింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రసంగాల కోసం జన సైనికులు ఎదురు చూస్తున్నారు. ఆదివారం విశాఖ జిల్లా గాజువాక, అనకాపల్లి నియోజకవర్గాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనకాపల్లిలో కార్యక్రమంలో అసెంబ్లీ అభ్యర్థి కొణతల రామకృష్ణ, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఇలా ప్రసంగిస్తుండగా నీరసించారు. దీంతో పవన్‌ని హైదరాబాద్‌కు తరలించారు. ఆయన మరి కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. పిఠాపురంలో ఎన్నికల ప్రచార సమయంలో పవన్‌కు జ్వరం రాగా..హైదరాబాద్ లో చికిత్స తీసుకున్నారు. దీంతో...ఎన్నికల ప్రచార కార్యక్రమం వాయిదా పడింది.

# 20 కిలోల గంజాయి పట్టివేత

- గుంటూరు రైల్వే స్టేషన్లో బ్యాగు స్వాధీనం
- సూపర్ వైజర్ తనిఖీలో వెలుగు చూసిన ఘటన



గుంటూరు రైల్వే స్టేషన్ లో 20 కిలోల గంజాయి పట్టుబడింది. దీనిని తీసుకు వచ్చిన వారు తప్పించుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం తెల్లవారుజామున 4.30 గంటలకు రాయగడ నుంచి గుంటూరు కు చేరుకున్న రైలు లో కాంట్రాక్ట్ సూపర్ వైజర్ బోగీలను తనిఖీ చేస్తుండగా ఒక బ్యాగ్ కనిపించింది. వెంటనే బ్యాగును తెరిచి చూడగా అందులో 20 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించాడు. బ్యాగుకు సంబంధించిన వ్యక్తులు ఎవరూ కనిపించలేదు. గంజాయి ఉన్న బ్యాగును జీఆర్పీ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ గంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేసును దర్యాప్తు చేస్తున్నామని, నిందితులెవరో? తెలియాలన్నారు. గంజాయి అక్రమ రవాణాలో సరికొత్త ప్లాన్ పై పోలీసులు ఆరా తీస్తున్నారు. సరుకుతోపాటు రైలులో వచ్చిన నిందితులు.. బ్యాగును అక్కడే వదిలేసి.. పలానా బోగీలో ఉన్నట్టు రిసీవర్ కు సమాచారం ఇచ్చి ఉంటారని, అతను రాకపోవటం, అంతలో సూపర్ వైజర్ తనిఖీ చేయటంతో గంజాయి బ్యాగు దొరికి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. సీసీ పుటేజీల్లో పాత నేరగాళ్లు ఎవరన్నా ఉన్నారేమోనని పరిశీలిస్తున్నారు.

# జనసేనకు పోతిన బైబై

- రాజీనామా చేసిన మహేశ్
- పశ్చిమ సీటు ఆశించి భంగపాటు
- కూటమిలో బీజేపీకి కేటాయింపు
- చివరి వరకు సీటు కోసం ప్రయత్నం
- పెద్దల మౌనం.. పార్టీకి గుడ్ బై చెప్పిన నేత



జనసేన పార్టీకి పోతిన మహేశ్ రాజీనామా చేశారు. పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా ఉన్న పోతిన మహేష్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ పదవులకు, ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. ఆయన మొన్నటి దాకా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీటును ఆశించారు. అయితే.. కూటమి పొత్తులో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీకి వెళ్లింది. అక్కడి నుంచి బీజేపీ తరుపున సుజనా చౌదరీ పోటీ చేస్తున్నారు. దీంతో అలకబూనిన అయినా పార్టీ వీడుతున్నట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు తనకు సహకరించిన జనసేన పార్టీ నాయకులకు, వీర మహిళలకు, జన సైనికులకు, పార్టీ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ మహేశ్ పేర్కొన్నారు. ఆయన ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగుతారా? లేక ఇతర పార్టీల్లో చేరతారా? అన్నది తెలియాల్సి ఉంది.

# పల్నాడులో ఫ్యాక్షన్ పడగ

- సత్తెనపల్లిలో చంద్రబాబు మాటల తూటాలు
- అంబటి రాంబాబుపై విమర్శల జల్లు
- క్రోసూరులో ప్రతీకార చర్య
- టీడీపీ కార్యాలయానికి నిప్పు
- సభ సక్సెస్ తట్టుకోలేక వైసీపీ ఆగడం
- టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఆరోపణలు
- తెలుగుదేశం శ్రేణులు ధర్నా
- ఘటనాస్థలిలో పోలీసుల మొహరింపు
- నేడు వినుకొండలో సీఎం జగన్ మేమంతా సిద్ధం సభ
- పల్నాడులో క్షణ క్షణం పొలిటికల్ హీట్





బ్యూరో): ఎన్నికల వేళ..పల్నాడులో ఫ్యాక్షన్ పడగ విప్పింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ మంట లు రాజుకున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు తన ప్రజాగళంతో పల్నా డులో యుద్ధ భేరీ మోగించిన కొన్ని గంటల్లోనే ప్రత్యర్థి వర్గాలు తమ సెగను చూపించాయి.పల్నాడు జిల్లా క్రోసూ రులో టీడీపీ కార్యాలయానికి గుర్తు తెలి యని వ్యక్తులు ఆదివారం రాత్రి నిప్పుపెట్టారు. పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో క్రోసూరు ప్రజలు భయంతో భీతిల్లిపోయారు. ఈ ఘటన సమాచారంతో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు.పదిరోజుల కిందట మన్నెం భూషయ్య కాంప్లెక్స్‌లో పార్టీ ఆఫీసును ప్రారంభించారు టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్.సభలు, సమావేశాలకు నిర్వహించేందుకు అనుకూలంగా తాటాకులతో కూడిన పందిరి ఏర్పాటు చేశారు. సమీపంలోని అగ్నిమాపక కేంద్రం ఉన్నా మంటలు ఆర్పడానికి సిబ్బంది ఆలస్యంగా వచ్చారని టీడీపీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇక పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఘటనాస్థలిలో పికెట్ ఏర్పాటు చేశారు.

### క్రోసూరులో టీడీపీ ఆందోళన..

క్రోసూరు నాలుగు రోడ్ల జంక్షన్ వద్దకు టీడీపీ, జనసేన నేతలు చేరుకున్నారు. టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థితిలో తెలుగుదేశం కార్యకర్తల ఆందోళనతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం సభ సక్సెస్ కావడంతో ఓర్వలేక ప్రత్యర్థి పార్టీ నేతలే ఈ అకృత్యానికి పాల్పడినట్టు టీడీపీ శ్రేణులు ఆరోపించాయి. ఈ ఘటనపై టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మండిపడ్డారు. ప్రజాగళం సభకు వచ్చిన స్పందన చూసి ఓర్వలేక దుశ్చర్యకు పాల్పడినట్టు ఆరోపించారు. వైసీపీ మూకలు దాడికి పాల్పడ్డారని, పెట్రోల్ పోసి నిప్పు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశ్యారు. ప్రశాంతంగా ఉన్న సమయంలో నంబూరు శంక్రరావు చిచ్చుపెట్టారని.. నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన టీడీపీ, నీచ రాజకీయాలు చేయదన్నారు. నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఉదయం ప్రశాంతం.. రాత్రికే సెగ

ఈ ఎన్నికల్లో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పాటు పడాలని ప్రజలను కోరుతూ ఆదివారం ఉదయం నరసరావుపేటలో పల్నాడు కలెక్టర్ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఇక సోమవారం మధ్యాహ్నం 4 గంటలకు సీఎం జగన్ బస్సు యాత్ర వినుకొండకు చేరుతోంది. ఇక్కడ శాంతి భద్రతల ఏర్పాట్లుపై పోలీసులు బిజీ బిజీగా ఉన్న తరుణంలో క్రోసూరులో టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని గుర్తుతెలియని దుండగలు దహనం చేయటంతో... పల్నాడు పోలీసులు ఉలిక్కి పడ్డారు. పరిస్థితిని దారిలోకి తెచ్చేందుకు సతమతమవుతున్నారు. మరో పక్కన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పల్నాడులో వైసీపీపై నిప్పులు చెరుగుతున్నాయి.

### ఇది ఫ్యాక్షన్ రగడేనా?

ప్రధాన రాజకీయ పక్షాలు వైసీపీ, టీడీపీ అగ్రనేతలు ఎన్నికల ప్రచారంలో నిమగ్నయ్యారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం సత్తెనపల్లిలో ప్రజాగళం సభలో పాల్గొన్నారు. మంత్రి అంబటి రాంబాబుపై నిప్పులు చెరిగారు. ఈ సభలో టీడీపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అంతే కాదు ఎమ్మెల్సీ జంగాకృష్ణ మూర్తి టీడీపీలో చేరారు. ఇక ఎన్నికల కార్యాచరణకు చంద్రబాబు దశ దిశ నిర్దేశానికి ఆదివారం సత్తెనపల్లిలోనే మకాం వేశారు. ఆదివారం ఉదయం మాచర్ల, గురజాల, వినుకొండ, సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గ నేతలతో సమావేశం అయ్యారు. ఎట్టి పరిస్థితిలోనూ పల్నాడులో పసుపు జెండా ఎగరాలని, పూర్వ వైభవం సాధించాలని టీడీపీ నేతలకు హిత బోధ చేశారు. అంతర్గత కుమ్ములాటలను పక్కన పెట్టాలని, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలతో సాన్నిహిత్యం పాటించాలని, సమన్వయంగా వ్యవహరించాలని చంద్రబాబు క్లాస్ పీకారు. ఇక ప్రజాగళం సభలో చంద్రబాబు విమర్శలపై మంత్రి అంబటి రాంబాబు ఘాటుగానే స్పందించారు. చంద్రబాబుకు జైలు జీవితం తప్పదని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పొలిటికల్ డ్యాన్సర్లని తిట్టిపోశారు. టీడీపీ, వైసీపీ మధ్య మాటల తూటాలు పేలాయి. పరిస్థితి సద్దుమణిగింది. కానీ ఆదివారం క్రోసూరులో రాజకీయ రగడ ప్రారంభం కావటంతో.. పల్నాడులో క్షణ క్షణం ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది.

nara lokesh tweet

### విధ్వంసంతో ప్రజాతీర్పు మారదు

- ఇది వైసీపీ మూకల ఉన్మాద చర్యే
- ఓడిపోతామనే ఈ దుశ్చర్యలు
- టీడీపీ నేత లోకేష్

(ఆంధ్రప్రభ, అమరావతి): పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరులో జరిగిన ప్రజాగళం సభ జన సునామీని తలపించడంతో వైసీపీ మూకల ఉన్మాదం కట్టలు తెంచుకుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. పల్నాడు జిల్లా క్రోసూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో గెలవడం అసాధ్యమని తేలిపోవడంతో అర్ధరాత్రి వేళ ఎవరూ లేని సమయంలో టీడీపీ కార్యాలయానికి నిప్పుపెట్టి రాక్షసానందం పొందారన్నారు. దాడులు, విధ్వంసంతో ప్రజాతీర్పును మార్చలేరన్న విషయాన్ని జగన్, ఆయన సామంతరాజు శంకర్‌రావు గుర్తించాలన్నారు. త్వరలో వైసీపీని జనం బంగాళాఖాతంలో కలపబోతున్నారని, క్రమశిక్షణకు మారుపేరైన టీడీపీ కేడర్ సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని లోకేష్ హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందని, తక్షణమే పోలీసులు స్పందించి క్రోసూరు ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లోకేష్ డిమాండ్ చేశారు.

# ముగ్గురు రైతుల బలవన్మరణం

- 24 గంటల్లోనే దారుణం
- తెలంగాణలో పెను విషాదం
- సాగునీరు అందక ఎండుతున్న పంటలు
- పెరిగిపోతున్న రుణ భారం
- అప్పల ఒత్తిళ్లతో తనువు చాలిస్తున్న రైతులు
- సిద్దిపేట, పెద్దపల్లి, మహబుబాబాద్ జిల్లాల్లో ఘటనలు

తెలంగాణలో మరో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. దేశానికే అన్నం పెట్టే ముగ్గురు అన్నదాతలు పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నారు. సిద్దిపేట జిల్లా తోగుట మండలానికి చెందిన చిక్కుడు శ్రీనివాస్ (48) నాలుగు ఎకరాల పొలంలో వరి పంట వేయగా.. భూగర్భ జలాలు అడుగంటాయి. ఏడు బోర్లు తవ్వించాడు. ₹6 లక్షల వరకు అప్పు కావడంతో పొలం వద్దే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

### నర్సింహులపేట మండలంలో..

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని ఎర్రచక్రు తండాకు చెందిన జాటోత్ శ్రీను (40) మూడున్నర ఎకరాలలో మిరప, రెండెకరాల్లో పత్తి సాగు చేశాడు. మిరప సాగు కోసం ₹ 5 లక్షల వరకు అప్పు చేయగా.. సాగు నీరు లేక పంట నష్టం జరిగింది. ఈ నష్టాలను భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

### పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో..

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన ఉడుత సంతోష్ యాదవ్ (34) తనకున్న 8 ఎకరాల్లో పత్తి సాగు చేస్తుండగా ₹ 35 లక్షల వరకు అప్పు చేశాడు. నీటి కొరత తెగుళ్లతో ఆశించిన పంట దిగుబడి రాలేదు. దీంతో మనస్తాపం చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.



# ముప్పు తప్పింది

- విశాఖ రైల్వే స్టేషన్‌లో కుంగిన ఫుట్ బ్రిడ్జి

విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో సోమవారం ఉదయం పాదచారుల వంతెన కుంగింది. 3, 4 ప్లాట్‌ఫాంల నుంచి వచ్చే ప్రయాణికులు గేట్ నంబర్ 3 వైపునకు దీని మీదుగానే వెళ్తుంటారు. దీంతో ప్రయాణికులు అక్కడి నుంచి పరుగులు తీశారు. కుంగిన సమయంలో వంతెన తాకడంతో కింద ఉన్న విద్యుత్ వైర్లు తెగిపోయాయి. విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. లేకుంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేది.. అదే సమయంలో ప్లాట్‌ఫాంపైకి వస్తున్న వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ పవర్ నిలిచిపోవడంతో అర్ధంతరంగా నిలిచిపోయింది. ప్రస్తుతం ఈ ఫుట్ బ్రిడ్జిని మూసివేశారు..యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేపట్టారు..

### ఆడుకుంటూ వెళ్లి..

# కారులో ఇరుక్కుపోయిన బాలుడు

- ఆటోమేటిక్‌గా లాక్ అయిన డోర్స్
- కుమారుడు కనిపించక పోలీసులకు ఫిర్యాదు
- రెండ్రోజుల తర్వాత కారులో కనిపించిన శవం

కారులో ఊపిరాడక బాలుడు మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా బోధన్‌లో చోటుచేసుకుంది. పట్టణంలోని గోసం బస్తీకి చెందిన రేణుక కుమారుడు రాఘవ (6)తో కలిసి రాకసిపేటలోని హనుమాన్ టెంపుల్ ప్రాంగ ణంలో కూలి పనులకు వెళ్లారు. ఈ క్రమంలో తల్లి పనుల్లో నిమగ్నమై ఉండగా, కుమారుడు రాఘవ ఆడుకుంటానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. బాలుడు కనిపించకపోయే సరికి తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### రెండు రోజులుగా మిస్సింగ్..

రెండు రోజులుగా మిస్సింగ్ అయిన బాలుడు సోమవారం అదే ఏరియాలో పార్క్ చేసిన ఓ కారులో కనిపించాడు. కారు డోర్లు తెరచుకుని ఉన్నప్పుడు బాలుడు అందులోకి వెళ్లగానే కారు ఒక్కసారిగా లాక్ అయింది. దీంతో ఆ బాలుడు కారులోనే ఊపిరాడక చనిపోయినట్టు తెలుస్తోంది. గత రాత్రి కారు యజమాని బయటకు వెళ్లేందుకు కారు తీస్తుండగా.. కారులో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మేరకు బాలుడి మృతదేహం గురించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

# "శ్రీ క్రోధి నామ సంవత్సర సత్సాంప్రదాయక తెలుగు కాలసూచిక ఆవిష్కరణ"



### ఉగాది తెలుగు కాలమానిని ఆవిష్కరించిన జ్యోతిష్య రత్న,శిరోమణి,మహర్షి,పురోహిత సార్వభౌమ డాక్టర్ మోహనకృష్ణ భార్గవ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:
జిల్లా కేంద్రంలోని శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు,సామాజిక కవి, రచయిత,జ్యోతిష్య రత్న,శిరోమణి, మహర్షి,పురోహిత సార్వభౌమ డాక్టర్ మోహనకృష్ణ భార్గవ రచించి,నిర్మించి,ప్రచురించిన సత్సాంప్రదాయక తెలుగు కాలసూచిక (క్యాలెండర్) సోమవారం రోజున పలువురు ప్రముఖుల సమక్షంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది తెలుగు కాలమానిని వైభవంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా సత్సాంప్రదాయక తెలుగు కాలమానిని ప్రచురిస్తున్నట్లు తెలిపారు.భారతీయ వైదిక విజ్ఞానాన్ని,ఋషి పరంపరా గతమైన సనాతన సాంప్రదాయాలను,పాశ్చాత్య మోజులో కనుమరుగవుతున్న స్వచ్ఛమైన తెలుగు సంస్కృతులను పరిరక్షిస్తూ భావితరాలకు పదిలంగా అందించాలని కాంక్షతో,ధర్మ ప్రచారంలో తన కర్తవ్యంగా గత ఎనిమిది సంవత్సరాలుగా తిథి వార నక్షత్ర వర్జ్య దుర్ముహూర్త అమృత ఘడియలు,మాస లగ్న చక్ర సహితంగా శుభ ముహూర్తాలు,పర్వదినాలు,విక్రమ, కలి,శాలివాహనాది వివిధ శఖ సూచికలతో, ఋషులు,దేవతలు, ఆచార్యులు,వైదిక శాస్త్రజ్ఞులు, చారిత్రక పురుషుల చిత్రాలతో అద్భుతమైన రీతిలో సత్సాంప్రదాయక ఉగాది తెలుగు కాలసూచి నిర్మించి,స్వీయ ఖర్చులతో ముద్రించి,ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.దేవాలయ గౌరవాధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి మాట్లాడుతూ కాలసూచిక సామాన్యులకు కూడా సులభంగా అర్థమయ్యే రీతిలో ఉందని,మల్టీకలర్ లో ఆకర్షణీయంగా,విద్యార్థులకు సైతం ఆసక్తికరంగా కనబడుతుందని అన్నారు.మోహనకృష్ణ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి,ఎంతో శ్రమతో ప్రతీ సంవత్సరం సాంప్రదాయక ఉగాది తెలుగు క్యాలెండర్ ముద్రిస్తున్నారని అభినందించారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ధర్మ ప్రచారం,సాంస్కృతిక పరిరక్షణ, వైదిక విజ్ఞానాన్ని,సనాతన సాంప్రదాయాలను భావితరాలకు అందించాలనే కాంక్షతో కృషి చేస్తున్న భార్గవకి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.ఈ ఆవిష్కరణలో జక్కా నర్సిరెడ్డి,కందాడి మల్లారెడ్డి, యాదగిరి,యెలసాని కృష్ణమూర్తి,రాంబాబు,పాశం శ్రీశైలం,కళ్లెం నాగరాజు రెడ్డి ఉమాకర్ రెడ్డి,జక్కా ఉపేందర్, పూర్ణచందర్,వేణుగోపాల్,రవి,సిద్ది మల్లారెడ్డి,వరలక్ష్మి,అలివేలు, జ్యోతి,శ్యామల, విజయ లక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు. క్యాలెండర్ కావలసిన వారు దేవాలయం వద్ద తీసుకోగలరని వారు తెలిపారు.

## ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యాధికారికి వినతి



ఇంటర్ విద్యాధికారి కి వినతి పత్రం ఇస్తున్న ఏబీవీపీ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:
స్థానిక జనగామ లో ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల పేరుతో అక్రమంగా అడ్మిషన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏబీవిపి జనగామ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యాధికారికి వినతి ఇవ్వడం జరిగింది.తదనంతరం ఎబీవీపి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ జనగామలో ఆల్ఫోర్స్ కళాశాల పేరుతో అడ్మిషన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆ యొక్క కళాశాలకు ఎలాంటి పర్మిషన్ లేకుండా అలాగే కళాశాలకు సంబంధించి భవనం కూడా ఎక్కడుందో తెలియకుండా అడ్మిషన్ ఫార్మ్ తో పలు పాఠశాలల్లో ప్రచారం చేస్తు తల్లిదండ్రులని మోసం చేస్తున్నారని అన్నారు.జనగామలోని ఉన్నటువంటి పేద మధ్యతరగతి విద్యార్థులకు అలాంటి పెద్ద పెద్ద కార్పొరేట్ కళాశాలలో చదివించే అంత స్తోమత వారి తల్లిదండ్రులకు లేదని అన్నారు.ఇలాంటి కళాశాల జనగామలో రావడం వల్ల ఇక్కడున్నటువంటి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కళాశాలలు మూసివేయాల్సిన పరిస్థితి కి దారి తీస్తుందని అన్నారు.అలాంటి కళాశాలలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు నిరుద్యోగం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు.కావున అలాంటి కార్పొరేట్ కళాశాలలకు పర్మిషన్ ఇవ్వకూడదని అన్నారు.దీనిపై ఇంటర్ విద్యాధికారి స్పందించి వారికి కూడా ఇప్పటివరకు ఎలాంటి సూచనలు ఆల్ ఫోర్స్ కళాశాల నుండి ఇవ్వలేదని అన్నారు.అలాగే దీనిపై వారు కూడా పూర్తిగా తెలుసుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్,మహేందర్, గణేష్ ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగుర వేస్తాం...

### - వెంకట్రాంరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు....
### - బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి కనకయ్య

గజ్వేల్,(జగదేవపూర్) ఏప్రిల్ 08,మనసాక్షి గొంతుక
రాబోయే ఎంపి ఎన్నికల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి మరోసారి ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ కంచుకోట అని నిరూపిద్దాం, మన జగదేవపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి కనకయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ రాజీలేని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు గత పదేళ్లలో తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే నెంబర్ 1 గా నిలిపే దిశలో అన్ని రంగాల్లో అభి వృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నడిపిన గొప్ప నాయకుడు కేసిఆర్ అని కొనియాడారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహకారం అందించకున్నా, కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తెలంగాణలో అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కెసిఆర్ కొనసాగించి ఒక బలమైన ఆర్థిక
సామాజిక పునాదిని రాష్ట్రానికి వేశారని తెలిపారు. కానీ నేడు రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ కక్షసాధింపులతోనే కాలం గడుపుతూ పాలనను గాలికొదిలే సిందని విమర్శించారు.రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రైతును, వ్యవసాయాన్ని ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని పని చేసి పంట ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటు కరెంట్ అటు సాగునీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెతుందని మండిపడ్డారు.ప్రభుత్వానికి ముందుచూపు పట్టింపులేని కారణంగా కరువు పరిస్థితులు అలుముకున్నాయని ఎద్దేవా చేశారు.100 అబద్దాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వంద రోజులు ఆరు గ్యారెంటీ అమలు చేస్తామని బాండ్ పేపర్ మీద రాసి ఇచ్చిన మోసం,పేదలకు బోనస్ ఇస్తామని చెప్పి నేడు కోడ్ వచ్చిందని మాయమాటలు చెబుతున్నారు అన్నారు. నాడు కెసిఆర్ ఉన్నప్పుడు కరెంటు ఉన్నదా అని మోటార్లు కాలిపోతున్నాయని ట్రాన్స్ఫార్మర్లు వెళుతున్నాయి అన్నారు. ఎక్కువ పింఛన్ ఇవ్వకపోగా జనవరి నెల పింఛన్ ఏ కొట్టిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు. కళ్యాణ లక్ష్మి 1 లక్ష రూ.లతో పాటు తులం బంగారం.500 రూ.లకే..గ్యాస్ సిలిండర్. 2 లక్షలు రుణ మాఫీ. చేస్తామని
చెప్పి ఇవ్వలేదు అన్నారు.
కాంగ్రెస్ అడుగుపెట్టగానే కరువు వచ్చిందన్నారు.



ఒక్క ఉద్యోగ పరీక్ష నిర్వహించకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు..ఇంటింటికిమంచి నీళ్ళు ఇచ్చింది, కేసీఆర్ కిట్ ఇచ్చింది, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ఇచ్చింది,చెరువు కుంటలు బాగు చేయడం జరిగిందని, రైతు బంధు,రైతు బీమా ద్వారా రైతులను అదుకున్నది కేసీఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు ..మొన్న ఎన్నికల్లో కొద్దిలో ఓడి పోయామని, నేడు బదులు తీర్చు కోవలన్నారు.
జూటా మాటల రఘునందన్ కు బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఎడ్లు బండి,నిరుద్యోగ భృతి, ఫించన్లు,రైలు బండి తెస్తా నని మోసం చేశాడని,ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆయనని చిత్తుగా ఓడించారన్నారు..కేసీఆర్ కన్నా భక్తుడు ఎవరన్నా ఉన్నారా అని,యాదగిరి గుట్ట బ్రహ్మాండంగా నిర్మించుకోలేదా అని ఆయన తెలిపారు.. దేవుని మీద రాజకీయాలు బీజేపీ వాళ్లు చేస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు..11 ఏళ్ళు జాయింట్ కలెక్టర్,కలెక్టర్ గా పనిచేసిన వెంకట్రామరెడ్డి సేవలు వినియోగించుకోవలన్నారు.100 కోట్ల ట్రస్టుతో యువత, మహిళ లకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.
టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీట్ల కేటాయింపుల్లో ప్రభుత్వం పునర ఆలోచించాలి

### - పెంటనోళ్ళ నరసింహ మాదిగ
### -ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు



మన సాక్షి గొంతుక/ షాద్ నగర్:-
పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఉన్న మూడు ఎస్సి రిజర్వుడ్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ కేవలం మాలలకు మాత్రమే టికెట్లు కేటాయించి ఎస్సీలలో జనాభా అధిక సంఖ్యలో ఉన్న మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఈ టికెట్ల కేటాయింపు విషయంలో కాంగ్రెస్ పార్టీ పునరాలోచించుకోకపోతే తీవ్ర నష్టం జరుగుతుందని ఇప్పటికైనా నాగర్కర్నూల్ పార్లమెంటు స్థానానికి అధిక సంఖ్యలో మాదిగ లు ఉన్న ఈ నియోజకవర్గంలో మాదిగ అభ్యర్థికే టికెట్ కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున డిమాండ్ చేశారు. నరసింహ మాదిగ మాట్లాడుతూ ....కాంగ్రెస్ పార్టీ ఉన్నత స్థాయి వ్యక్తి నుంచి కిందిస్థాయి వరకు మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కరిగే మాల అయినందున కింది స్థాయిలో కూడా తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాల్లో టికెట్లు కేవలం మాలల కేటాయించాలని అధిక సంఖ్యలో ఎస్సీలలో ఉన్న మాదిగలకు టికెట్లు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తుందని ఈ విధంగా చేస్తే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏ పార్టీ అయితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక సంఖ్యలో మాదిగలకు టికెట్లు కేటాయిస్తుందో వారికే తమ మద్దతు ఉంటుందని ఇప్పటికైనా నాగర్ కర్నూల్ నియోజకవర్గం వ్యాప్తిగా దాదాపు 3 లక్షలకు పైగా ఉన్న మాదిగల జనాభా ఆధారంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ టికెట్ ప్రస్తుతం కేటాయించుకున్న మాల అభ్యర్థి మల్లు రవికి కాకుండా మాదిగ అభ్యర్థులకు ఎవరికైనా కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.






# దేవరకొండ పట్టణంలో ఆయుష్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్

మన సాక్షి గొంతుక ఏప్రిల్ 8 ప్రతినిధి తిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

నిన్న అయుష్ కరాటే అకాడమీ నందు తమ విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్ను మాస్టర్. టీ. చైతన్య నిర్వహించారు.విద్యార్థులకు కరాటే శిక్షణ నందు కలిగి ఉన్న నైపుణ్యాలను పరీక్షించుటకు, విజయవాడ నుండి షిహాన్. పి. మురళి, బ్లాక్ బెల్ట్ సిక్స్త్ డాన్, కరాటే సీనియర్ మాస్టర్ , మరియు హైదరాబాద్ నుంచి షిహాన్. జి. సాయికుమార్ బ్లాక్ బెల్ట్ సిక్స్త్ డాన్, కరాటే సీనియర్ మాస్టర్ విద్యార్థుల యొక్క శిక్షణను పరీక్షించి, కరాటే విద్యార్థులు ఎటువంటి క్రమశిక్షణను కలిగి ఉండాలి, కరాటే ఏ విధంగా వారి జీవితంలో ఉపయోగపడుతుంది, కరాటే శిక్షణ ద్వారా వారి జీవితంలో ఎటువంటి అనారోగ్యము రాకుండా ఆరోగ్యవంతమైన జీవనశైలిని, కలిగి ఉండేందుకు ప్రతి విద్యార్థిని విద్యార్థులు కరాటే లో చివరి స్థాయి అయినా బ్లాక్ బెల్ట్ వరకు ప్రతిరోజు శిక్షణ పొందుకోవాలి అని సలహాలు మరియు సూచనలు ఇచ్చారు, దాదాపు 30 మంది ఈ పరీక్ష నందు ఉత్తీర్ణులయ్యారు, తమ అకాడమీ నుండి మూడు సంవత్సరాలు శిక్షణ తీసుకొని మొట్టమొదటి బ్లాక్ బెల్ట్ విద్యార్థిని %వీ%.తేజ వర్షిని బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డిగ్రీ (%దీశ్రీఖఎని దీవశ్రీ రాష్ట్రశీ-ఋఖఅ%), మరియు బ్రౌన్ బెల్ట్ సోనీ మిథునం సింగ్ చౌహాన్, సిహెచ్.మౌనేష్, అజితేశ్వర్, యశ్వంత్,Mఅఖిల్, M రిషికేష్,పర్పుల్ బెల్ట్ R.శ్రీకర్, T జయ సాయి కార్తీక్, బ్లూ బెల్ట్ జస్వంత్,పి.శ్రీజన్ గ్రీన్ బెల్ట్ ధ్రువన్ తేజ్, అర్జీత్ సోజు, ఆరెంజ్ బెల్ట్ తాను శ్రీ, మోక్ష, సోనమ్ దేవిక, షైనీ, అక్షర, సాత్విక యెల్లో బెల్ట్ శ్లోక, జోషిత్ గౌడ్, కేతన్ గౌడ్, విశ్వాన్, వరుణ్, జశ్విత, తపస్వీ లక్ష్మి లు విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు, శిక్షణలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులను దేవరకొండ పట్టణ గౌరవ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా మరియు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వీటీ మరియు డాన్స్ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రాక్ స్టార్ రమేష్ విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు బెల్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయుష్ కరాటే అకాడమీ ఫౌండర్ టీ. చైతన్య మాస్టర్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ నందు ఉదయము మరియు సాయంత్రము దేవరకొండ పట్టణ విద్యార్థిని విద్యార్థులకు ఆత్మ రక్షణ కరాటే శిక్షణ ఇచ్చుటకు సన్నద్ధులవుతున్నట్లు తెలిపారు, తమ అకాడమీ నందు కరాటే, పురాతన కాలపు నాటి కర్ర సాము, స్కేటింగ్, కబుడో, జమునాస్టిక్స్, సెల్ఫ్ డిఫెన్స్ లాంటి అనేక రకాల శిక్షణను ఇస్తూ విద్యార్థిని విద్యార్థులకుప్రతిభావంతులుగా తీర్చిదిండేందుకు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటి చూపేలా శ్రమిస్తామని ఆయన తెలియజేశారు. సమ్మర్ క్యాంప్

# విజిల్ బ్లోయర్స్ రక్షణ చట్టం 2014 గురించి సమాచార హక్కుచట్టం కార్యకర్తలు తెలుసుకోవాలి....

మన సాక్షి గొంతుక ఏప్రిల్ 8 ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

## RTI రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్



ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం కోరే వ్యక్తులకు బెదిరించడం, వేధించడం ఎవరైనప్పుడు వారికీ రక్షణ కల్పించుదుకు ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005 కార్యకర్తలకు వరిరక్షణ బిల్లు (విజిల్ బ్లోయర్స్ )ను తీసుకొవచ్చింది. దీన్ని రాష్ట్రపతి 2014, మే 9న ఆమోదించగా, 2014, మే, 12న అమలులోకి వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల పాలనను పారదర్శకత, జవాబుదారీ తనం తీసుకురావడానికి ఇది ఉద్దేశించింది. రెండు ప్రభుత్వాల పనితీరుకి సంబందించిన సమాచారం దేశ ప్రజలకి అందుబాటులో వుంచడానికి ఇది కృషి చెస్తుంది. సమాచార హక్కు కార్యకర్తల గోప్యతను నిర్లక్ష్యంగా లేదా ఉద్దేష పూర్వంకంగా బయటపెట్టే అధికారులకు మూడేళ్ల జైలు శిక్ష లేదా రూ. 50,000/- జరిమానా విధిస్తారు.

# ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టండి.



## సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్.

మన సాక్షి ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

ప్రజా సమస్యలపై చట్టసభలలో గల మెత్తే వ్యక్తి కి ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టాలని సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. సోమవారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బచ్చన్నపేట మండల ఇన్చార్జి సుంచు విజేందర్ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రతను దెబ్బ తీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్నా బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి గెలిస్తే ఈ నియోజకవర్గము అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే దేశము ఐక్యంగా ముందుకు పోతుందని ప్రజల మధ్యన ఐక్యత పెరుగుతుందని ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ బిజెపి ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగం కాపాడాలంటే దేశంలో బిజెపిని ఓడించాలని తెలియజేశారు. బిజెపి అధికారం చేపట్టిన ఈ పది సంవత్సరాల కాలంలో దళితులు గిరిజనులు మహిళలు అనేక దాడులకు గురవుతున్నారని వారి పైన హత్యలు అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందని అవినీతి చేసిన వారు బిజెపిలో చేరితే నీతిమంతులు అవుతున్నారని ఇది ఎట్లా కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. మరో పక్క ప్రశ్నించే వారిని ఎదిరించే వారిని హక్కులను అడిగే వారిని నిర్బంధాలు మోస్తూ వారి మీద తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతుల గురి చేస్తూ జైల్లో పెడుతున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పై సమగ్ర అవగాహనతో ఉన్నామని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పార్లమెంటులో ప్రశ్నించాలంటే ప్రజల పక్షాన నిలబడాలంటే సిపిఎంను పార్లమెంటుకు పంపాలని వాడుకోరారు. ఈ సందర్భంగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని జనగామ ప్రాంతంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించడంలో గత పాలకులు పూర్తిగా విఫలం చెందారని జనగాం నియోజకవర్గం లోని నిరుపేదలు గుడిసెలు వేసుకొని సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని కావున గుడిసె వాసులందరికీ ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని వారు కోరారు

ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రామగల అశోక్ మండల నాయకులు అన్యబోయిన రాజు పర్వతం నర్సింలు కడకంచి బాలరాజు శోభ తాడెం రాములు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి

### ఓటు హక్కును వినియోగించుకోవాలి

### తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్



మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో

యువతతో పాటు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టి ఎస్ ఎస్ ఓ వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల లక్ష్మీవాస్ అన్నారు సోమవారం రాజేంద్రనగర్ లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు యువతి యువకులు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని సుపరి పాలన అందించే వారిని ఎన్నుకోవాలి అన్నారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుంటాం అంటూ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది ఇలాంటి చోట ప్రజాస్వామ్య విలువల్ని ఎక్కువ మంది గుర్తించడం లేదు ఎన్నికల రాగానే పదవుల కోసం నాయకులు ఎంత డబ్బు వెచ్చించందుకైనా వెనకాడడం లేదు ప్రలోభాలకు ఓటర్లు ప్రభవితమవుతున్నారు ఫలితంగా అర్హులైన వారు ఎన్నుకోవడం లేదు ప్రతి ఒక్కరు తమ ధర్మాన్ని గుర్తించేలా విద్యావంతులైన వారు చైతన్యం తేవాలని ఈ దిశగా విద్యార్థినేతగా నా వంతు ప్రయత్నం చేస్తానని టి ఎస్ ఎస్ ఓ విద్యార్థి నాయకులు అన్నారు కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకుడు కర్రే సుదర్శన్ క్రాంతి కుమార్ నాయక్ రవీందర్ నాయక్ దేవదాస్ వెంకట్

# మెదక్ ఎంపీ గా వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం - బట్టు అంజిరెడ్డి

గజ్వేల్,ఏప్రిల్ 08,మనసాక్షి గొంతుక



రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థి గా ఎమ్మెల్సీ వెంకట్రాం రెడ్డి గెలుపు ఖాయమని డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అఖండ విజయం ఖాయమని బిజెపి కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బిజెపి మాటలకే పరిమితమైందని ఆ రెండు పార్టీలు ఓటమి ఖాయమని వెంకట్రాంరెడ్డి సిద్దిపేట కలెక్టర్ గా విధులు నిర్వహించి ఈ ప్రాంత వాసుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని,అలాగే ఎన్నికల్లో గెలుపొంది డబ్బులు సంపాదించే కోరిక తోటి వెంకటరామిరెడ్డి రావడంలేదని సేవాభావంతో రాజకీయాల్లోకి వస్తున్న వెంకట్రామిరెడ్డికి మనమంతా అండగా ఉండి వారిని గెలిపించే బాధ్యత మనపై ఎంతైనా ఉందని అన్నారు.



# త్రైత శకం 46 యుగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :**

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి ఆశిస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో వెలువడ్డ యుగాది క్యాలెండర్ ను జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరం మొదలు యుగాది నుండే మొదలు అవుతుంది అని యుగాది నుండే మొదలు అయ్యే క్రోధి నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ ను ప్రతి యొక్కరు ఇంటిలో వుంచుకోవాలి అని కోరారు.ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం,తెలుగు పండుగల విశిష్టత,మరియు తెలుగు నెలల విశిష్టత,త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారు.తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు.ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంబర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా సోమవారం సాయంత్రం మండలంలోని పెంబర్తి గ్రామంలో రంజాన్ మాస ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ పెంబర్తి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ శాఖ అద్యక్షుడు బంద్రు సిద్దులు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు.ప్రతి ఒక్కరూ సోదరభావం తో మెలగడానికి పండుగలు తోడ్పాటు అందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు గోదల వంశీధర్ రెడ్డి,గొలుసుల దుర్గేష్,జనగామ మండల ఉపాధ్యక్షులు సంకటి యాదగిరి,జనగామ మండల సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ బుర్రి కరుణాకర్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అంబాల సంపత్,బుర్రి మహేందర్,యూత్ కాంగ్రెస్ నాయకులు బస్వరాజ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకల్లో కత్తిపోట్ల కలకలం

- తాగిన మైకంలో రెచ్చిపోయిన ఇద్దరు వ్యక్తులు
- వరుడితో సహా ఐదుగురికి తీవ్ర గాయాలు

**మన సాక్షి గొంతుక ఏప్రిల్ 08(చెన్నూరు)**



పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీలో తాగిన మైకంలో కత్తులతో దాడి చేసిన ఘటన కలకలం సృష్టించింది ఆదివారం రోజున ఎమ్మెల్యే కాలనీకి చెందిన నెన్నెల కిరణ్ పెళ్లి రిసెప్షన్ వేడుకలో రాత్రి సుమారు 11గంటల ప్రాంతంలో అదే కాలనీ కి చెందిన ఆకుల సంజీవ్ పందుల సమ్మయ్య అనే ఇద్దరు వ్యక్తులు తాగిన మత్తులో పందెంకోడి కత్తులతో విచక్షణారహితంగా జరిపిన దాడిలో పెళ్ళికొడుకు కిరణ్ తో పాటు మరో ఐదుగురికి తీవ్ర గాయలయ్యాయి నెన్నల కిరణ్ చింతకింది చరణ్ ఇరువురి పరిస్థితి విషమించగా కుటుంబసభ్యులు హుటాహుటిన మేలైనా వైద్య నిమిత్తం కరీంనగర్ తరలించారు సంఘటనా స్థలానికి జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు సందర్శించి దాడికి పాల్పడిన సంజీవ్ తన మేన కోడలు పాతర్ల కార్తీక్ అనే యువకుడితో చనువుగా మాట్లుడుతున్న క్రమంలో కోపోద్రిక్తుడు అయిన సంజీవ్ సమ్మయ్య అనే మరో వ్యక్తితో కలిసి పెళ్లి వేడుకల్లో కోడిపుంజుకు కట్టే కత్తులతో దాడికి పాల్పడగా పెళ్లి కొడుకుతో సహా పలువురికి తీవ్ర గాయలయ్యాయని దాడికి పాల్పడిన ఇరువురిని అదుపులోకి తీసుకొని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మున్సిపల్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**



తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %cc% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని (సిఎస్) గ్రూపు కార్మికులు 21 మంది విధులు నిర్వహిస్తారు. (సి ఎస్ ) అంటే సోమేష్ కుమార్ చీఫ్ సెక్రటరీ గా ఉన్న సమయం లో ఉప్పర్ పల్లి ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు.ఆయన పదవిలో ఉన్నపుడు తీసుకున్న నిర్ణయం ప్రత్యేకంగా చార్మినార్ జోనల్ కమిషనర్ లెవెల్ లో అప్రూవల్ తీసుకొని కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ నుండి అప్రూవల్ తీసుకోకుండా కార్మికులను విధుల్లోకి పెట్టుకున్నారు. అందులో ఐదు మంది ఆఫీసులో పనిచేస్తారు 16 మంది పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తారు. విజిలెన్స్ అధికారులు 16 మంది కార్మికుల తోటి మీరు స్టేట్మెంట్ తీసుకోవడం జరిగింది మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో. ఒక కార్మికునికి ప్రతి రోజుకు 620 రూపాయలు ఇస్తున్నామని బిల్లులు పెడుతున్నారు. కార్మికులకు మాత్రం రోజుకు 330 రూపాయలు ఇచ్చి కార్మికులతో పనులు చేయిస్తున్నారు..అంటే కార్మికులకు ఇచ్చే రోజు వేతనం నుండి 290 రూపాయలు కాంట్రాక్టర్ , అధికారులు మింగేయడం జరిగింది. ఈరోజు విజిలెన్స్ అధికారులు దీని మీద ఎంక్వయిరీ చేయడం జరిగింది. జిహెచ్ఎంసి లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు బ్యాంకు ద్వారా వేతనాలు ఇవ్వాలి ఈఎస్ఐ , పీఎఫ్ అమలు చేయాలి ఈఎస్ఐ , పిఎఫ్ కట్టని కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకూడదు. ఐదు సంవత్సరాలు కార్మికులతో పని చేయించుకొని ఈ నెల నుండి నీకు పని లేదు అని అంటే కార్మికులు రోడ్డు పాలవుతున్నారు. జిహెచ్ఎంసిలో సంవత్సరాల నుండి లాంగ్ ఆఫ్ సేంట్ ఉన్న వారి స్థానంలో ఈ యొక్క కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ గా డిమాండ్ చేస్తున్నాం ఇలాంటి అవినీతికి పాల్పడిన అధికారులపై కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం

# కనీస వసతులు లేని బచ్చన్నపేట బస్టాండ్







- పేరుకే ఆర్టీసీ బస్టాండ్ అక్కడ కనీసం వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు
- మహిళలకు ఉచిత ప్రయాణంతో రద్దీగా బస్టాండ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండు, లో కనీస వసతులు లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు .తెలంగాణ రాష్ట్రంలో, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉండటంతో బచ్చన్నపేట బస్టాండ్ రద్దీగా ఉంటుంది బస్టాండ్ వద్ద వేచి ఉండే మహిళలకు మరుగుదొడ్లు దుర్వాసన వచ్చి అందులో నీళ్లు లేక పరిశుభ్రంగా లేక ఇబ్బందులకు గురవుతున్నామనిప్రయాణికులువాపోయారు,ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరుగుదొడ్లను క్లీన్ చేయించి ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని కోరుతున్నారు. ఎండాకాలం కావడంతో ఎండలు దంచి కొడుతుండగా, కనీసం మంచినీళ్లు కూడా బస్టాండు వద్ద అందుబాటులో లేవని, ప్రయాణికులు అంటున్నారు, అపరిశుభ్రంగా పడి ఉన్న వాష్‌రూమ్‌లు దుర్వాసన వెదజల్లుతుబస్టాండ్‌కు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. బస్టాండ్, కు చుట్టుపక్క ఇండ్లలో నివాసముంటున్న వారికి తీవ్రమైన అసౌకర్యంగా ఉండడంతో, రోగాల బారిన పడుతున్నామని ఆపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్ల , వల్ల మూత్ర విసర్జనలు మరియు నీళ్లు లేక పనిచేయని కుళాయిలు ఉన్నాయి. మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

బచ్చన్నపేట నుండి హైదరాబాదుకు బస్సు సౌకర్యం ఏర్పడడంతో, బచ్చన్నపేట మండల కేంద్రానికి చుట్టుపక్క మండలాల ప్రయాణికులు గ్రామాల ప్రయాణికులు ఇక్కడ నుండి హైదరాబాద్ కు నిత్యం వందలాదిమంది ప్రయాణం చేస్తున్నారని, సౌకర్యాలు లేకపోవడంతో, నాన్న అవస్థలు పడుతున్నారని ప్రయాణికులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్ శుభ్రపరిచి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# భర్తను చంపిన భార్యను అరెస్టు చేసిన మర్కుక్ పోలీసులు

**గజ్వేల్,(మర్కుక్)ఏప్రిల్ 08,మనసాక్షి గొంతుక**

గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి కేసు వివరాలు తెలియపరుస్తూ తేదీ 2/4/2024 రోజున గణేష్ పల్లి గ్రామానికి చెందిన చికోటి రాజు తండ్రి మల్లేష్, అను వ్యక్తి తన తండ్రి అయిన చికోటి మల్లేశం అనారోగ్యంతో చనిపోయినాడు కానీ అతని తండ్రి చాతి,మరియు గదవ దగ్గర రక్తం గడ్డ కట్టినట్టు అనిపించి దానిమీద దర్యాప్తు చేయాలని దరఖాస్తు ఇవ్వగా మరుకుక్కు ఎస్ఐ కేసు నమోదు చేయడం జరిగింది. అయితే దర్యాప్తులో భాగంగా తేదీ 08/02/2024 రోజున చికోటి మల్లేశం యొక్క రెండవ భార్యను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా తేదీ 01/04/2024 రోజున తన భర్తకు సాయంత్రం 4 గంటల సమయంలో ఫిట్స్ రాగా తను ఎటువంటి మందులు ఇవ్వకుండా ఆసుపత్రికి తీసుకువెళ్లకుండా వదిలివేసింది,మరలా రాత్రి 10 గంటల సమయంలో మరల మల్లేశంకు ఫిట్స్ రాగా కోపోద్రిక్తురాలైన చికోటి పుష్ప మల్లేశం ను ఉద్దేశించి నువ్వు ఇంకా ఎన్ని రోజులు బతుకుతావురా తొందర చావచ్చు కదరా అంటూ తన భర్తను తనే బలంగా నెట్టివేయగా మంచంకు గుద్దుకొని చాతి దగ్గర రక్తం గడ్డకట్టి గదవ నుండి రక్తం వచ్చి చనిపోయారని నేరం ఒప్పుకుంది దాన్లో భాగంగా ఈరోజు చికోటి పుష్పను అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగింది అని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు



ఈ సమావేశంలో మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

### జనగామ జిల్లా కలెక్టరు రిజ్వాన్ బాషా షేక్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ,(ఏప్రిల్ 08):**
పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.సోమవారం ధర్మకంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖపోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఎస్సీ నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి 86 మంది దరఖాస్తు చేసుకోగా మూడు నెలల కాల పరిధి శిక్షణ కార్యక్రమాలకు 55 మంది హాజరైనట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి దయానందరాణి కలెక్టర్కు వివరించారు.అనంతరం కలెక్టర్ శిక్షణ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ లో గ్రూప్-1, ఆగస్టులో గ్రూప్ -2 పరీక్షలతో పాటు ఉపాధ్యాయ పరీక్ష లు ఉన్నందున పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న షెడ్యూల్ కులాల యువత అభ్యున్నతికి ఆర్థికంగా చేయూత అందివ్వాలని గొప్ప ఉద్దేశంతో భోజన వసతి తో కూడిన శిక్షణ కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఏర్పాటు చేసినందున సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాక ఇతరత్రా బ్యాంకు,స్టాఫ్ సెలక్షన్, బి.హెచ్.ఇ ఎల్,ఎన్టిపిసి,కోల్ వంటి ప్రముఖ సంస్థలలో ఉద్యోగాల కొరకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు.విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటూ,ఆత్మ ధైర్యంతో,ఆశాభావంతో,పోటీ తత్వాన్ని అలవర్చుకొని శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలన్నారు.ఆన్లైన్లో కూడా పోటీ పరీక్షలకు సంబంధించి అత్యంత విలువైన విజ్ఞానాన్ని అందించే వీడియోస్ లభ్యమవుతున్నాయని,విద్యార్థులు గమనించి ప్రతిక్షణం విలువైనదిగా గ్రహిస్తూ,నిరంతరం తప్పిస్తూ ఇష్టతతో కోరుకున్న రంగంలో ఉద్యోగం పొందాలన్నారు.ప్రతివారం యువత పొందిన శిక్షణపై అధ్యాపకులు పరీక్షలు నిర్వహిస్తున్నందున శ్రద్ధ వహించాలన్నారు.

రోజువారి దినపత్రికలు అధ్యయనం చేయాలని కరెంట్ అఫైర్స్ పై దృష్టి పెట్టాలన్నారు.నిరంతరం తపిస్తే గెలుపు మీదే అవుతుందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి అధ్యాపకులు, నిర్వాహకులు కవిత,సి.హెచ్. రామనర్సయ్య,ఆర్.అనిల్,వసతి గృహ సంక్షేమ అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### - అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగంగా పూర్తిచేయాలి
### - మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పర్యవేక్షణ




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
సోమవారం నాడు జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఎంపీపీఎస్ (స్టేషన్) పాఠశాలలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా గుర్తించిన పనులను పరిశీలించారు.పాఠశాలలో తాగునీరు,విద్యుత్,టాయిలెట్స్, కాంపౌండ్ వాల్,గేట్,తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు.అలాగే ఈ పనులన్నీ 15 రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కోమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల మిషన్ భగీరథకు సంబంధించి ఎస్డీఎఫ్ కింద పైప్ లైన్ పనులను పరిశీలించారు.ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.తాగునీరు ఇబ్బందులు లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.అదే విధంగా పంచాయతీ కార్యాలయంలో సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్,డీఈఓ రాము,రఘునాథపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్,సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించండి

### భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగరాలి
### భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎం.డి జహంగీర్ పిలుపు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని,పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలంటే భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న తనను జనగామ నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.సోమవారం రోజున జనగామ పట్టణంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి ఎం.డి జహంగీర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి,ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశ పెట్టడం కోసం బీజేపీ కృషి చేస్తుందని,దీని ద్వారా కుల,మత, ప్రాంత విద్వేషాలు సృష్టిస్తుందన్నారు.సీపీఎం అంటేనే అభివృద్ధి అని పార్లమెంట్ ఎన్నికలో సీపీఎం పార్టీని గెలిపించాలని కోరారు.సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం ప్రజలందరికీ సిపిఎం చేసిన పోరాటాలు తెలుసునన్నారు.సిపిఎం పోరాటాల ఫలితంగా పేదలకు భూములు,ఇండ్ల స్థలాలు సాధించిపెట్టారన్నారు నేడు ప్రజలు వాటిని అనుభవిస్తురన్నారు. జనగామ నియోజకవర్గంలో ప్రజల కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన 2009 ఎన్నికల నుండి సిపిఎం పోటీ చేస్తుందన్నారు.అందుకే నిరంతరం నిజాయితీగా,నికరంగా,అవినీతికి తావులేకుండా ప్రజాసమస్యలపై పోరాడే సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నారని, అందుకు జనగామ నియోజకవర్గం ప్రజలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడే అభ్యర్థిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు,ఇర్రి అహల్య,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి,జోగు ప్రకాష్,సుంచు విజేందర్,పార్టీ సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్,ప్రజాసంఘాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎం.డి జహంగీర్



**జనగామ టౌన్ ఆంధ్రజ్యోతి విలేకరి బొమ్మగాని శ్రీకాంత్ వాళ్ళ అమ్మ సోమవారం పరమపదించారని తెలుసుకుని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి భౌతిక దేహాన్ని సందర్శించి సంతాపం తెలియజేశారు.**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**







## మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు..

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి
### - సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**
జనగామ జిల్లా అచ్చన్నపేట మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి లు తెలుగు క్రోది నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి శ్రీ కోధి నామ సంవత్సరం ప్రారంభం కానున్న సందర్భంగా కొత్త సంవత్సరంలో మండల ప్రజలందరికీ మంచిజరగాలని,వారు అనుకున్నకోరికలునేరవేరాలని ఆకాంక్షించారు.ముఖ్యంగా సమృద్ధిగా వానలు కురిసి, రైతుల కుటుంబాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అన్నారు. అదేవిధంగా వచ్చే ఏడాది కాలం కలిసి రావాలని అభిలాషించారు. అలాగే కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధిస్తుందనితెలియజేశారు.దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరినారు.

## క్రోది నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
ఉగాది పండుగ సందర్భంగా జనగామ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శ్రీ క్రోధి నామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఉగాది పండుగ నాడు పులుపు,తీపి,చేదు, వగరు,కారం,ఉప్పు షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అని,జీవితంలో వచ్చే కష్ట సుఖాలను షడ్రుచులు పచ్చడి తీసుకొని అందరూ మధురానుభూతిని అనుభవించాలని ఆత్మీయ అనుబంధం గుర్తు చేసే పండుగ ఉగాది అన్నారు.రాబోతున్న కొత్త సంవత్సరంలో మధురమైన క్షణాలను అందించాలని మనసారా కోరుకుంటూ జిల్లా ప్రజలు అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.